కథ

# పవిత్ర అత్యాచారం

— రాళ్ళే శివశంకర్.

తన మీద యేదో వికృతమైన రోమాలతో నిండిన సరీసృపం పాకుతున్నట్టె ఉలిక్కిపడి లేచింది సరిత. అది తన భర్త చెయ్యి. జీవితాంతం భరించక తప్పని హింస. ఛీ కొట్టే అర్హత కూడా కోల్పోయింది. ఆమె అతని భార్య

సరిత ఒక ప్రభుత్వ ఉద్యోగ ఇంటర్వ్యూలో సెలెక్ట్ కాకపోవడంతో అన రాని మాటలన్నాడు. "బుర్రలేనిదానివి. పోస్టు గ్రాడ్యుయేషన్ చదివేం లాభం? ఎవరైనా అడిగితే టక్కున చెప్పావని చెప్పక్కో. వెధవ మొహం."

తన చదువు యీ తిట్లనే మింగేసింది. ఎప్పుడూ అధికార స్వరం, దబాయింపు, తనకన్నీ తెలుసుని, గొప్ప వాడినని అహం. ఏముంది గొప్ప? కుల బలం, డబ్బూ తప్ప. ఆ రోజుల్లో తన కులం అధికారంలో వుండటం వల్లే కదా అతనికి అంత మంచి ఉద్యోగం వచ్చింది!.

తన భర్త సాంబశివరావుకి తగినంత ఆస్తి వుంది. దానికితోడు వడ్డీ వ్యాపారం కూడా చేస్తాడు. మొన్న వొక పేదరైతుని చూస్తుంటే తనకి కూడా కన్నీళ్లు తిరిగాయి.

"నా పెళ్లాం మంచమెక్కింది. సావు బతుకుల్లో కొట్టుకుంటోంది. పోషిస్తే పెట్టండి. కూసింత గంజి తాగితే మీ అప్పు బేగిరం తీర్చేస్తా."

సాంబశివరావు నవ్వుతున్నాడు.

"మీ ఆవిడ ఛస్తేనేం, వుంటేనేం! డబ్బు కక్కు. అది వస్తే అప్పు తీర్చవా?"

తన ఆరా చెయ్యి ఛాతీ మీదికి... విసిరికొట్టబోయింది. ఏయ్ లం... అని దగ్గరికి లాక్కున్నాడు.

పత్తి రైతులు అప్పు తీర్చలేక పురుగుల మందుతాగి చచ్చిపోతున్నారు. అప్పు తీర్చకుండా చచ్చారు...యెవడు తీరుస్తాడు. నా నెత్తి మీద వెంగేసిపోయారు" అని విసుక్కుంటాడు.

యింత అడ్డగోలుగా డబ్బు వెనకేస్తున్నా లక్షల కట్నం వెంట తెచ్చినా పెళ్లానికి ఉద్యోగం రాకపోతే రోజూ గడవనట్లు తిట్టిపోస్తాడు. ఆడదానికి చదువూ, జ్ఞానమూ మళ్ళీ అవసరమా వాళ్ల కోసమేనా? అది బంధనమేనా?

యిటీవల తనెందుకింతలా ఆలోచిస్తోంది? "నీకసలు బుర్రుందా?" అని మాటి మాటికీ తిడ్తాడు. తలని ఆమె మౌనంగా తడుముకొంది. దీనవసరం ఎప్పుడైనా వచ్చిందా!

శరీరాన్ని చీల్చేసి... ఇంకా హింసించి... తన తండ్రి పెద్దకులపు మోతుబరి. బాగా చదివించి గంగిరెద్దులా సింగారించి పశువుని తోలినట్లు వీడి దగ్గరికి తోలేశాడు.

అయినా ఎందుకిలా ఆలోచిస్తోంది?

డబ్బూ, ఆస్తి వున్న మొగుడు. ఏం మిస్సయింది?

అసలు మిస్ అవడమంటే యేంటి? అతనితో ఎప్పుడూ మనస్ఫూర్తిగా సుఖ పడలేదా!

నగలూ పట్టూ, చీరలూ ఈ సింగారింపులన్నీ సరే...తన నెందుకిలా చిన్న చూపు చూస్తాడు? ఎందుకిలా ఆడది అంటుపులా గర్జిస్తుంటాడు.

ఆధిక్యతని నిలుపుకోవడంలో ఆనందం జుర్రుకుంటాడు. ఏ విషయం తనతో సంప్రదించడు

అసలు అతనికేం కావాలి? డబ్బు యావ. తను యావ. అది తప్ప వాడికేం వుంది. అందుకే ఆ మాల అమ్మాయిని కడుపు చేసి...

హంతకుడు రక్తమంటిన చేతులతో తన శరీరాన్ని తడుముతున్నాడు. రేప్.

* * * *

ఫ్యాక్షనిస్టుల గ్రామం వంటి యూని



న్నాటి. రెండు అంగుళాల మధ్య ఎప్పుడూ కొట్లాటలు. మధ్యలో నలిగి పోయే దళితులు.

అక్కడ పి.జి. వెలగబెడుతున్నాడు సాంబశివరావు. అదొక స్టూడెంట్ యూనియన్ లీడర్. నిజానికి ఆ యూనియన్ అదొక కుల సంఘం.

అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. అతని కులం అధికారంలోకి వచ్చింది. వర్సిటీ కులానికి చెందిన వైస్ ఛాన్సలర్‌ని మార్చారు. కులా మొదలైంది. దానికి నాయకుడు సాంబశివరావు. యూనివర్సిటీ అడ్మినిస్ట్రేషన్‌లో కొత్తగా అధికారంలోకి వచ్చిన రాజకీయ నాయకులకి నచ్చినవారి చెప్పుచేతల్లో పనులు. వైస్ ఛాన్సలర్ మొదలుకుని రెడ్డిని పక్కనపెట్టి తరిమి కొట్టారు. వాడు తన వాళ్ళని పున్నాగాళ్లే, పదవుల్లో నింపేశారు. కుల పిచ్చి, స్వామిభక్తి.

తరువాత సాంబశివరావు నాయకత్వంలో వైస్ ఛాన్సలర్ కులానికి చెందిన ప్రొఫెసర్లు, లెక్చరర్లపై దాడులు మొదలయ్యాయి.

డిపార్ట్‌మెంటు బిల్డింగుల్లోంచి కొడుతూ, బూతులు తిడుతూ, ఈడ్చుకొచ్చారు. ప్రిన్సిపాల్‌ని కూడా బయటకు లాగి చితక్కొట్టారు.

ఇంత జరుగుతున్నా సకాలంలో ఒక్క పోలీసూ క్యాంపస్ వైపు కన్నెత్తి చూడలేదు.

సాంబశివరావు తన గుంపుతో కలిసి మ్యాథమెటిక్స్ డిపార్ట్‌మెంట్ హెడ్ తన పైవాడే-తన కులం వాడనే మినహా ఇంపు లేకుండా కొడుతూ బట్టలు చించుతూ బైటికి ఈడ్చుకొచ్చాడు.

"ఏరా! మన ఎమ్మెల్యే కూతురికి అప్పాయింట్‌మెంట్ మేం, స్కాలర్ షిప్ ఆపు చేస్తావా! నీకెంత పొగర్రా. మనోడివని ఎదిరి పెద్దే ఎన్నిసార్లు వార్నింగిచ్చినా నీకు లెక్క లేదురా...

"ఏరేం చేసినా నేను రూలు ప్రకారం పోతాను. అసలు డిపార్ట్‌మెంట్ మొహం చూడకుండా తిరిగే ఆ అమ్మాయికి ఎందుకు హాజరు వెయ్యాలి? ఎందుకు స్కాలర్ షిప్ నిలిపివేయ కూడదు?" అన్నాడు ప్రొఫెసర్ శివ ప్రసాద్.

కుల పిచ్చిలేని ఆ ప్రొఫెసర్ని చిత కబాదారు. "నీతులు చెప్తున్నావురా నా... అంటూ కింద పడేసి కొట్టాడు సాంబశివరావు.

అంతా సద్దుమణిగాక క్యాంపస్‌ని చుట్టుముట్టారు పోలీసులు.

రిజర్వేషన్ వ్యతిరేక ఉద్యమంలో చాలా ఉత్సాహంగా పాల్గొన్నాడు సాంబశివరావు. కింది కులాల వారిని తిట్టి కొట్టి తన ప్రతిభని కూడా నిరూపించుకున్నాడు.

ఒకసారి సాంబశివరావుకి వాచీ కనపడలేదు. స్వీపర్ని గదిలో బంధించి కరెంటు షాకిచ్చి "చెప్పరా నా...నా వాచీ ఎక్కడ దాచావో... నా లవర్ గిఫ్టుగా ఇచ్చిన వాచీరా" అంటూ తీవ్రంగా హింసించాడు. చివరికి వాచీ ఎవరూ దొంగిలించలేదని, అతనే బాత్‌రూంలో మరిచి పోయాడని బైట పడింది. కొంత కాలం పరారై అంతా సద్దుమణిగాక మళ్ళీ యూనివర్సిటీలో ప్రత్యక్షమయ్యాడు. మెస్సులోనూ అంతే. చిన్న తేడా వచ్చినా వర్కర్స్‌ని బూతులు తిట్టేవాడు. అటువంటి మనిషి సాంబశివరావు.

అప్పుడే క్యాంపస్‌లో కొత్తగా అడుగుపెట్టిన మేరీతో పరిచయం పెంచుకున్నాడు. ఆమెకి నెమ్మదిగా దగ్గరయ్యాడు. ఎక్కడలేని ప్రేమా పొలకబోయడం మొదలు పెట్టాడు. మనిషి లేనిదే బతకలేనన్నాడు. నీ పరిచయంతో నా జీవితమే మారిపోయిందన్నాడు. ఎస్సీ విద్యార్థులతో స్నేహం నటించాడు. కుల పిచ్చంటే అసహ్యం అందరూ సమానమన్నాడు. వల పన్ని శీలాన్ని దక్కించుకున్నాడు. ఆమె గర్భవతి. ఇంతలో అతడి పెళ్లి శుభలేఖ అందింది మేరీని వెక్కిరిస్తూ. ఆస్తికి వ్యక్తిత్వ విద్య తోడవడంతో లక్షలాది కట్నమట.

మేరీ గుండె పగిలిపోయింది. ఆ రోజే ఉరి తీసుకుని చచ్చిపోయింది. యూనివర్సిటీలో ఉద్యమాలు... సాంబశివరావుపై కేసుకు పట్టూ నినాదాలూ... పత్రికల్లో ఉద్యమ వార్తలు.

ఆ వార్తలు నిర్మల కూడా చదివింది. "ఎవడు కడుపు చేశాడో? ఈ కులం తక్కువ వాళ్లకి నీతీ జాతీ వుండదు" అన్నాడు తన తండ్రి.

"నాన్నా, నీకుందా నీతి. నీ బతుకేంటి? ఎందరమ్మాయిల బతుకు బుగ్గి చేశావ్. ఎన్ని వెధవ పనులు చేసి ఆస్తి పెంచుకొన్నావ్. ఈ సాంబశివరావుకుందా నీతి. నీతంటే జులుం, అధికారం, అహంకారం మాటల్లో, చూపుల్లో ప్రదర్శనతో అమాయకుల్ని లొంగదీసుకుని తాళికి తాడు కట్టి పట్టు హింసించడమా?"

సాంబశివరావు బలంగా ఆక్రమించుకొంటున్నాడు. హింసించు, చెలువు, పాశవం చెయ్. బుద్ధిలేని దాన్ని, నర్రు కుపోయే దాన్ని. డబ్బుకి శరీరాన్ని అప్ప జెప్పి అన్ని రకాల హింసల్ని భరించే వేశ్య కన్నా హీనమైన దాన్ని. "మాంగల్యం తంతునా నేను" అన్న గలనా, పవిత్ర మైన తాడు కట్టి లొంగదీసుకొని తెచ్చుకున్నావ్. మరో పశువుకి అన్నీ ఇచ్చి పెంచి పెద్దచేసి అంబోతులా ఊరి మీద వదల వలసిన దానివి. జ్ఞానం, న్యాయం నిర్ణయం ఇవ్వలేని చదువు. ...యిన చదువు.

సాంబశివరావ్! నీ చదువు– జ్ఞానం అత్యాచారం, అవమానించడం, కుల పిచ్చి, జులుం వంటి వెయ్యి అవలక్షణాలకి ఒక గౌరవప్రదమైన ముసుగు.

నా చదువు లొంగుబాటుకి, వేశ్యా వృత్తికి, కులం మంచి సంక్రమించిన కుహనా గౌరవ ప్రతిష్ఠలకి నీచమైన భద్రజీవితానికి ముసుగు.

మేల్కొల్పులేని యూనివర్సిటీలూ, చదువులూ, కొమ్ముగుంటలు. అత్యాచారాల్ని ధర్మబద్ధం చేసే పెళ్లిళ్లు.

నీ యిష్టం వచ్చినట్టు... ఇలా రోజూ అత్యాచారం చేసి హింసించి కొంచెం కొంచెం చంపడం కన్నా ఒక్కసారిగా చంపెయ్.

చంపెయ్‌రా కాదన్నా. ఒక్క సారే చంపెయ్‌రా! మేరీలాగే ఉరి తీయ్. చిల్లర నేరాలకి తీవ్రంగా శిక్షించే కోర్టులూ, పోలీసులూ నీలాంటోళ్ల వెంట్రుక పీకలేరు. నీకెలాగూ శిక్ష లేదు. నిన్ను పెళ్లాడిన హీనమైన నేరానికి నాకు ఉరిశిక్షే సరైందిరా. ఎటువంటి క్షమాభిక్షలూ ఉండవ్. ఉరితీయ్...!

